ఎస్టి కమిషన్ చైర్మన్‌ను కలిసిన గిరిజన సంఘ నేతలు

విశాలాంధ్ర-విజయనగరం : విజయ నగరం (కామాక్షి నగర్) కార్యాలయం లో ఏపిఎస్‌టి కమిషన్ చైర్మన్, డా. డీ వీజీ శంకరరావు ను పలు గిరిజన సంఘాల నాయకులు, గిరిజనులు శనివారం కలిసారు. తమ సమస్యల్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పదవీ బాధ్యతల స్వీకరణ నేపథ్యం లో ఆయనను వారంతా అభినందించారు. వినతుల్ని స్వీకరించి, ఆయా సమస్యలపై కమిషన్ సత్వరమే స్పందిస్తుందని చైర్మన్ హామీ ఇచ్చారు.ు. వారి విజ్ఞప్తి ని గమనంలో కి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఏ సమస్యనైనా ఆధారాలతో నేరుగా కలిసిగానీ, ఫోన్ ద్వారా గానీ తెలుపవచ్చు అని, రాత పూర్వకంగా కమిషన్ దృష్టి కి తీసుకురావచ్చని ఈ సందర్భంగా తెలిపారు.

జిల్లా సమగ్ర అభివృద్ధికై 17న బొబ్బిలిలో సిపిఐ సమరభేరి బస్సుయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొబ్బిలి: సేవ్ ఇండియా.. సేవ్ ఆంధ్రప్రదేశ్ నినాదంత సిపిఐ రాష్ట్ర సమితి తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలని, రైతులకు రైతు కూలీలకు కార్మికులకు పరిశ్రమలు తెరిపించి ఉపాధి కల్పించాలని జరుగు సిపిఐ సమరభేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని శనివారం పట్టణం ఎన్జీవో హోంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కండాపు ప్రసాదరావు అధ్యక్షతన సిపిఎం, కాంగ్రెస్ ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో చర్చ వేదిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ చర్చా వేదికలో సభాధ్యక్షులు నియోజవర్గ కార్యదర్శి కండాపు ప్రసాదరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రభుత్వ అటవీ భూములను పేదల చేత ఆక్రమించేసి జిల్లాలో 5వేల ఎకరాలు భూములేని నిరుపేదలకు పంచిపెట్టిన ఘనత సిపిఐగా దక్కిందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు సిపిఐ ప్రజా పోరాటాలు చేసే వందలాది మందికి ఇండ్ల పట్టాలు సాధించామని అన్నారు. అనంతరం సత్యవేదికలో పలువురు నేతలు మాట్లాడుతూ విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి సాధనకై సిపిఐ పార్టీ ఈనెల 17న తలపెట్టిన సిపిఐ ప్రజా సమరభేరి బస్సు యాత్ర కార్యక్రమానికి తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి సాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయక రైతన్నలకు సాగునీరు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, నియోజకవర్గ పరిధిలో గల వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు అదనపు ఆయకట్టు ఆయకట్టు పనులు , పూర్తి కాకపోవడంతో నియోజకవర్గ పరిధిలో పలు మండలాల రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న జనపనార పరిశ్ర మలు, చెరుకు ఫ్యాక్టరీలు ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పరిశ్రమలు మూతపడ్డాయని దీంతో రైతులు రైతుకూలీలు ఉపాధి పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అవినీతి ఎక్కువైందని ఉన్న ప్రాజెక్టులు కు కనీస మరమ్మ తులు చేయడానికి కూడా ఈ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే పలు పరిశ్రమలు మూసివేయడం వలన వేలాదిమంది కార్మికులు రోడ్డున పడ్డారని రైతు ఆధారిత పరిశ్రమలు మూతపడటం వలన రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు సాయం చేయడానికి లక్షలాది రూపాయలు పెట్టి బడులు పెట్టుకొని ఆపులను తీర్చలేక చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటు న్నారన్నారు. రైతు బిడ్డను ఊక దంపుడు ప్రసం గాలు చేస్తున్న ప్రజా ప్రతినిధు లు రైతులకు అవసరమైన పరిశ్రమలను. నీటి ప్రాజెక్టుల ను ఎందుకు సమకూర్చలేక పోతున్నారో ముందు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుల బావిలో ఆంధ్రప్రదేశ్ నవరత్నాలు పేరుతో నిలువ దోపిడీ ఈ జగన్ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు, ఎస్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు జేసి రాజు, కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ మువ్వల శ్రీనివాస్ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు శంకర్రావు ఎస్‌టియు నాయకులు జెసి రాజు ఐఎఫ్‌టియు నాయ కులు మెరుగాని గోపాలం. సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొద్దాన అప్పారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు పీకేఎస్ జిల్లా అధ్యక్షులు తమటాల అప్పలనాయుడు ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసవు సాయికిరణ్ యాదవ్. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

విశాలాంధ్ర-చీపురుపల్లి : జి.అగ్రహారం ప్రజా గ్రంథాలయాల ఆవరణలో ఆశయ యూత్ అసోసియేషన్ ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో డా॥ ఎస్ఆర్ రంగానాథం. గ్రంథాలయ పితామహుడు 131వ జయంతి సందర్భంగా అయన కు ఘన నివాళి అర్పించారు. కార్యక్రమం లో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ చదవటం ఒక వరం. కానీ శృతిమించిన స్మార్ట్‌ఫోన్ వినియోగం వల్ల నేటి తరానికి పుస్తకాలు చదివే అలవాటు తగ్గిపోతుందని అన్నారు. గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి, గ్రంథాలయాల అభివృద్ధికి నిరంతరం కృషిచేసిన గణిత శాస్త్రవేత్త షియాలి రామామృత రంగనాథన్ ఆగస్టు 12న 1892 తమిళనాడులోని తంజావూరు జిల్లాలోని షియాలీ అనే గ్రామంలో జన్మించారు. దాదాపు రోజుకు 10-15 గంటలకు పైగా పనిచేస్తూ, వారానికి ఒక్కరోజైనా సెలవు తీసుకోకుండా నిరంతరాయంగా రంగనాథన్ గ్రంథపాలక వృత్తే దైవంగా, పనే జీవితంగా గడిపిన గొప్ప వ్యక్తి. ఆధునిక వైజ్ఞానిక సాంకేతికరంగాలలో పెనుమార్పులు చోటుచేసుకున్న ఈ సమయంలో కూడా గ్రంథాలయాల ప్రాముఖ్యత ఎంతగానో ఉంటుందని ఆనాడే గుర్తించి, గ్రంథాలయాలకు ఒక శాస్త్రాన్ని ప్రవేశపెట్టి, ప్రజలకు విజ్ఞానాన్ని పంచే ప్రజా విశ్వవిద్యాలయాల అని పిలువబడే పౌర గ్రంథాలయాలుకు రూపకల్పన చేశారు. అని అన్నారు. కార్యక్రమంలో పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ కి దళిత రైతు మృతి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పొలంలో పురుగుమందు పిచి కారీ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి ఓ దళిత రైతు మృతి చెందారు. పోలీసులు, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లిమర్ల మండలం సతివాడ గ్రామానికి చెందిన దళిత రైతు పెందుర్తి సూర్యనారాయణ(55) తన పొలంలో పురుగుమందు పిచికారీ చెయ్యడానికి వెళ్లారు. మందు పిచికారీ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి, పడిపోయారు. చికిత్స నిమిత్తం నెల్లిమర్లలోని మిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఎస్సై పి నారాయణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఏ, సీఎంఏ ఫౌండేషన్ ఫలితాలలో ఆర్ఎస్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇటీవల ప్రకటించిన సీఏ, సీఎంఏ ఫౌండేషన్ ఫలితాలలో ఆర్ఎస్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఆలిండియా సీఎంఏ ఫౌండేషన్ ఫలితాలలో కె.నందినీ ప్రియ 342/400, పి.శ్రీపూజ 332/400, ఎస్ స్నేహలత 322/400, జె సుజాత 308/400, కె.చంద్రశేఖర్ 288/400 అదే విధంగా సీఏ ఫౌండేషన్ ఫలితాలలో కె.చంద్రశేఖర్ 276/400, కె.నందినిప్రియ 252/400, పి.శ్రీపూజ 244/400, జె.సుజాత 239/400, వి.సంధ్యన 237/400 సీఏ ఫౌండేషన్ ఫలితాలలో 65 శాతం, సీఎంఏ ఫౌండేషన్ ఫలితాలలో 85 శాతం ఉత్తీర్ణత పొందారు. అంతేకాక 90శాతం మంది విద్యార్థులు, సీఏ, సీఎంఏ ఫౌండేషన్ ఒకేసారి మొదటి ప్రయత్నంలోనే అత్యధిక మార్కులు సాధించినట్టు ఆర్ఎస్‌సీఏ అకాడమీ క్యాంపస్ డైరెక్టర్ అంట్యాకుల రమేష్ తెలిపారు. రానున్న కాలంలో మరెన్నో ఉన్నత ఫలితాలు సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.

స్వాతంత్ర్య ఉద్యమ సంగ్రామంలో ఏఐఎస్ఎఫ్ ది కీలక పాత్ర

ప్రభుత్వ విద్య పరిరక్షణే ధ్యేయంగా ఏఐఎస్ఎఫ్ ముందడుగు

ఘనంగా ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 87 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో విజయాలను అందించి 88వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లావ్యాప్తంగా పలుచోట్ల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక బీసీ ఎస్సీ హాస్టల్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం అమర్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించి, పోరాటాలలో రాటుదేలి సామ్యవాద సమాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్)అని అన్నారు."స్వాతంత్రం మా జన్మహక్కు"ని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భ వించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచి నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి పోరా టాల మార్గాన్ని ఎంచు కుందని తెలిపారు. మార్క్సి జం లెనినిజం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించు కోవడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 87 సంవత్సరాలు పూర్తిచేసుకుని 88వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు అలాగే ఎన్నో పోరాటాలు చేసి ఘన విజయాలనుసాధించుకున్న ఘనత ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం కె దక్కిందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ సునీల్ ,ఎన్ నాగభూషణం, జిల్లా నాయకులు గౌరీ శంకర్, సుమన్, భరద్వాజ్, ఏఐవైఎఫ్ నాయకులు బి వాసు, జగన్నాథం పాల్గొన్నారు.

చెరువులో పడి బాలుడు మృతి

విశాలాంధ్ర-మెంటాడ : మండలంలోని పెదమేడపల్లి గ్రామానికి చెందిన పత్తి గుల్ల వరుణ్(9) ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి మృతి చెందాడు. ఉదయం స్నేహితులతో కలిసి బహిర్భూమికి వెళ్లిన క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొన ఊపిరితో ఉన్న బాలుడ్ని గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తండ్రి పత్తి గుల్ల తవుడు, రవణమ్మ దంపతులకు వరుణ్ చిన్న కుమారుడైన వరుణ్ మూడవ తరగతి చదువుతున్నాడు. ఊహించని ఈ సంఘటనతో కుటుంబంలోనూ గ్రామంలోనూ విషాద చాయలు నెలకొన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : నగరంలోని 20వ డివిజన్ శాంతినగర్ లో వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపన చేశారు. 20 లక్షలతో రహదారులు, కాలువల పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నగర అభివృద్ధికై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా శాంతినగర్లో 20 లక్షల రూపాయలతో ఎన్నో ఏళ్లనాటి కలగా మిగిలిన రహదారులు, కాలువ పనులను ప్రారంభించారన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురానున్నట్లు చెప్పారు.స్థానిక కార్పొరేటర్ కంటుభుక్త తవిటి రాజు మాట్లాడుతూ తమ డివిజన్ పేద వర్గాలు అధికంగా ఉన్న ప్రాంతమని అన్నారు. అలాగే చాలా ఏళ్లుగా అపరిష్కృతం కానీ మంచినీటి కుళాయిల సమస్యను పరిష్కరించి ప్రతి ఒక్కరికి తాగు నీరు అందించే ఏర్పాట్లు చేశారన్నారు. బుచ్చన్న కోనేరును అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కృష్ణమూర్తి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

బాడంగి లో ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

విశాలాంధ్ర-తెర్లాం: శాఖా గ్రంథాలయం బాడంగిలో శనివారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాధన్ జయంతి సందర్భంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయం బాడంగి లో ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాడంగి శాఖా గ్రంథాలయాధికారి దుర్గాప్రసాద్ అందిస్తున్న సేవలకు గాను ఆయనకు గ్రంథాలయ పాఠకులు దుస్సాలువతో సత్కరించారు ఆయన సేవలను ఇలాగే కొనసాగించాలని ఈ సందర్భంగా అభిలశించారు. గ్రంథాలయాదికారి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ...ఎస్ ఆర్ రంగనాదన్ జాతీయ గ్రంథాలయాలకు ఎనలేని సేవలు చేసారని, క్యాటలాగ్ సిస్టమ్ ను లైబ్రరీలకు అందించిన మహనీయుడు అని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు... ఈ కార్యక్రమంలో పింద్రంగివలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి బాబు, మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు

వృద్ధులకి అండగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ఉప ముఖ్యమంత్రి, ఓఎస్‌డి

విశాలాంధ్ర-జామి: దేశం లో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో వృద్ధులకి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్న దొర ఓ.ఎస్.డి. బీల వాణిప్రసాద్ అన్నారు. తన తల్లి స్వర్గీయ లక్ష్మీ నారాయణమ్మ వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలోని అట్టాడ బి.ఎన్.ఆర్. ఆశ్రమంలోని వృద్ధుల కి వస్త్ర వితరణ చేశారు. ముందుగా తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులను ఆదుకో వాలని దీనికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావలసిన అవసరం ఉందని అన్నారు. వ్యవసాయం లాభసాటి కాదని, రైతులు ఆందోళన చెందుతున్నారని అందుకే వృద్ధులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. నేటితరం యువత వృద్ధుల అనుభ వాలను తెలుసుకోవడానికి ప్రయత్నం చెయాలని వాణిప్రసాద్ కోరారు, బి.ఎన్.ఆర్.ఆశ్రమం ప్రశాంతమైన వాతావరణంలో ఉందని నిర్వాహకులని అభినందించారు, ప్రముఖ విద్యా సంస్థ త్రిశూల్ రమణ అధినేత వి.ఎస్.ఎన్.కుమార్ మాట్లాడుతూ వృద్ధులకి సమయానికి భోజనం అందించడం గొప్ప విషయమని, చివరి మజిలీలో వారు ప్రశాంత జీవనం కోరుకుంటారని, అటువంటి ప్రశాంత వాతావరణం ఇక్కడ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధరాజు వర్మ,మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపీ తదితరులు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP 8/2021 OS 11/2015

సుంకరి వసుంధర దేవి..... Dhr
చందక అప్పారావు వగైరా...... Jdr
TO
JDr No.3 చందక వెంకటరమణ, 36 సంవత్సరాలు
S/O అప్పారావు
చాకలి వీధి, బొబ్బిలి
JDr No.3. చందక రామకృష్ణ 31 సంవత్సరాలు
S/O అప్పారావు
ఖాలారి వీధి
శ్రీకాకుళం

పై నెంబరు E.P మీరు హాజరగుటకు గాను తే.14.8.2023 దీన వాయిదా అయి ఉన్నది. ఆ దినము మీరు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని మీ యొక్క అధీకృత ఏజెంటు ద్వారా గాని కోర్టులో హాజరై మీ యొక్క వాదనను దాఖలు చేసుకోగలరు. తప్పిన యెడల మీ పరోక్షమున పరిహరించబడును

(శ్రీ కోర్టువారి ఆదేశములతో)

తిరుపతి పాణిగ్రాహి
అడ్వకేట్
Dhr తరుపున అడ్వకేట్
బొబ్బిలి

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్యసముఖమునకు.

O.S.39/2018

బిట్వీన్
పిల్లా లక్ష్మి వగైరాలు ... వాదులు
ఎండ్ :
పిల్లా గోపాలరావు వగైరాలు ... ప్రతివాదులు
TO.

7 పిల్లా వాసుదేవరావు తండ్రి సత్యన్నారాయణ. వయస్సు 31 సం॥లు, అగురువీధి, బొబ్బిలి
8. తట్టికోట సునీత భర్త రవికుమార్, వయస్సు 37 సం॥లు, శివాలయం వీధి, ఉధా కోలని, విజయనగరం
9. గొరజాడ అనిత భర్త రామారావు, వయస్సు 35 సం॥లు సీరిపేట గ్రామం, గరివిడి మండలం, విజయనగం జిల్లా
10. అట్టాడ రోజా రమణి భర్త చిరంజీవి, వయస్సు 33 సం॥లు, నాయుడు వీధి, పార్వతీపురం, మన్యం జిల్లా
11.గొంగాడ గణపతిరావు తండ్రి అప్పలస్వామి నాయుడు, వయస్సు 44 సం॥లు డోర్ నెం. 6-3-850/14, ప్లాట్ నెం. 102, కావేరి టవర్స్, అమీర్పేట టౌన్ & మండలం, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం

పై నెంబరు దావాలోని మిమ్ములను పార్టీలుగా చేరే నిమిత్తం ఆర్డరు 1 రూల్ 10 పిటీషను వేసినందున , సదరు దావాలో మీరు డి7 టూ డి11 గా యాడ్ అయివున్నారు. సదరు దావా వాయిదా తే.31-08-2023 అయియున్నది. సదరు వాయిదా దినము మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం 10-30 గం॥లకు శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ యొక్క వాదన దాఖలు చేసుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున సదరు పిటీషనులో తీర్మాణించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారు ఆదేశముల మేరకు)

బొబ్బిలి,
తేది. 10-08-2023

కండాపు ప్రసాదరావు
వాదులు తరుపు వకీలు, బొబ్బిలి.

పార్వతీపురం మన్యం

ఏపియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులకు సన్మానం

విశాలాంధ్ర-బెలగాం: ఏపియుడబ్ల్యుజె పార్వతీపురం మన్యం జిల్లా ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుండి పాత్రికేయ వృత్తిలో ఉంటూ ప్రజాసేవ చేస్తున్న పార్వతీపురం మన్యం జిల్లా సీనియర్ పాత్రికేయ మిత్రులను పార్వతీపురం పాత్రికేయులు సన్మానించారు. శనివారం స్థానిక ఎన్జీవో హెరాంలో పాత్రికేయుల సమావేశంలో డిపిఆర్‌ఓ ఎల్.రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి అనేది సంఘంలో ఒక గౌరవప్రదమైన వృత్తి అని అన్నారు. ప్రజలకు న్యాయం అందనప్పుడు ఆ కార్యాన్ని తన భుజస్కందాల మీద వేసుకొని ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకునే వాడే పాత్రికేయుడని అన్నారు. అక్రిడేషన్ విషయంలో ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు పాటించిన ప్రతి పాత్రికేయుడుకు అక్రిడేషన్ అందించడంలో తన సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అక్రిడేషన్ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తప్పని మనం అనలేమని ఎందుకంటే చాలా పత్రికల్లో అక్రిడేషన్ అమ్ముకునే పరిస్థితులు ఉన్నాయని దానివలన నిజమైన పాత్రికేయుల మనోభావాలు దెబ్బతింటు న్నాయని దానివలన వారికి అక్రిడేషన్ రాని పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. నిజమైన పాత్రికేయుడికి అక్రిడేషన్ రావాలనేది తన ప్రయత్నమని అన్నారు. సమావేశంలో సీనియర్ పాత్రికేయులు సత్యన్నారాయణ పాణిగ్రాహి మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి అనేది ఒక హుందాతనం వున్న వృత్తి అని దానిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అలాగే మనమందరం కలిసికట్టుగా ఉంటే ఏదైనా సమస్యను అధిగమించ వచ్చన్నారు. ఒకప్పుడు పాత్రికేయుల గురించి నాయకులు వేచి ఉండే సమయం నుంచి పాత్రికేయలే నాయకుల గురించి వేచి ఉండే పరిస్థితుల్లో ఇప్పుడు నెలకొన్నాయని అన్నారు. దీన్ని అధిగమించి పరిస్థితులు సరిదిద్దుకోవల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందన్నారు. అనంతరం డిపిఆర్‌ఓ ఎల్. రమేష్ కు పాత్రికేయులు అందరూ దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐజెయూ కౌన్సిల్ నెంబర్ గంగి శ్రీనివాసరావు, మన్యం జిల్లా అధ్యక్షులు అల్లువాడ కిషోర్, సీనియర్ జర్నలిస్టులు ఆర్ఎస్ఎన్ మూర్తి, మంతిని రమేష్, గోపాల్, ఆర్వీఎన్ కుమార్, కోమటి శ్రీనివాసరావు, ఎంపి భగవాన్ దాన్, ఎస్. గౌరిశంకర్, కోమటి శ్రీనివాసరావు, దుర్గ, శేఖర్, ఎస్. నూకరాజు, సుధాకర్, ప్రింటు మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు. .

14న బైక్ ర్యాలీలో సచివాలయాల మహిళలు పాల్గొనాలి

విశాలాంధ్ర-సీతానగరం: నానేల-నా దేశం కార్యక్రమంలో భాగంగా ఈనెల 14న జిల్లా కేంద్రంలో మహిళ ఉద్యోగులతో నిర్వహించే బైక్ ర్యాలీలో మండలంలోని 21గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళ ఉద్యో గులు హాజరుకావాలని ఎంపిడిఓ ప్రసాద్ కోరారు. సోమవారం ఉదయం పార్వతీపురం పట్టణంలోని సెయింట్ పీటర్స్ పాఠశాల ఆవరణ నుండి 7గంటలకు ర్యాలీ ప్రారంభం అవుతుందని, ర్యాలీని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. దేశభక్తి పెంపొందించే కార్యక్రమంలో భాగంగా ర్యాలీలో ఆసక్తిగల మహిళలు కూడా పెద్దఎత్తున స్వచ్ఛందంగా పాల్గొనాలన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే నా అడుగు మీకోసం : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: సమస్యల పరిష్కారం కోసమే నా అడుగు మీ కోసం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. నా అడుగు మీ కోసం అనే వినూత్న కార్యక్రమం ఇటీవల ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఈ సరికొత్త కార్యక్రమం ద్వారా అన్నివార్డులలో సందర్శనచేసి ప్రజలకు అవసరమైన శానిటేషన్, కాలువలు, రోడ్లు, మంచి నీరు సరఫరా మరియు వీధులు పరిశుభ్రత వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నదీ లేనిదీ తెలుసుకుని గుర్తించి,వాటి పరిష్కారమే లక్ష్యంగా చేసుకుని ఇటీవల పార్వతీపురం పురపాలక సంఘంలో ప్రారంభం చేయడమే కాకుండా మూడవ రోజున శనివారం ఉదయం కుసుమ గుడి వీధి, రామాపురం కాలనీ, కొత్త వీధి ప్రాంతాలలో గల 29 & 02వ వార్డులలో గుర్తించిన పలు సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకోవడంతో పాటు ఆయన దృష్టికి తెచ్చిన స్థానిక ప్రజల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి సైతం అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వర రావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక కౌన్సిలర్ సభ్యులు యడ్ల త్రినాథ, మంత్రి ఉమామహేశ్వరి, రణభేరి చిన్నంనా యుడు, రణభేరి బంగారు నాయుడు, సువ్వాడ లావణ్య, పట్టణ జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవ రావు, కో ఆప్షన్ సభ్యులు మెరువ వెంకట్రావు, స్థానిక నాయకులు భత్తుల శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాసరావు, నరిచిశెట్టి శ్రీనివాసరావు, డి ప్రకాష్, ఎన్ చంద్ర, వివిధ వార్డుల సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, పాల్గొన్నారు.

స్టోన్ ప్లాంటేషన్‌ను తహశీల్దార్ రాధాకృష్ణ పరిశీలన



విశాలాంధ్ర-కొమరాడ : స్టోన్ ప్లాంటేషన్ పరిశీలించిన తాసిల్దార్ సిహెచ్ రాధాకృష్ణ రీ సర్వే ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అలాగే రీ సర్వే పూర్తయ్యే గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ఏగవంతం చేయాలంటూ శనివారం విక్రాంపురం పంచాయతీ నందాపురం గ్రామం లో తాసిల్దార్ సిఎస్ రాధాకృష్ణ పరిశీలించారు ఈ సందర్భంగా తాసిల్దార్ రాధాకృష్ణ మాట్లాడుతూ మండలం లో రిసర్వే ద్వారా రైతులకు భూ సమస్యలు తరగతిగా పూర్తవుతాయని గ్రామాల్లో భూ సమస్యలు ఉంటే రి సర్వే ద్వారా సమస్యలు పరిష్కారం చేయబడతాయని మరియు ప్రతి ఒక్క రైతు దగ్గర ఉండే స్టోన్ ప్లాంట్ టెస్ట్ చేసుకోవాల్సిన బాధ్యత రైతులకి ఉందని లేదంటే భవిష్యత్తులో బ్యాంకర్ల ద్వారా రుణాల పొందాలంటే తప్పనిసరిగా రైతు ఒక్క భూమి ఆన్లైన్లో భద్రపరుచుకోవాలన్నారు అలా ఉంటే ప్రతి ఒక్క రైతుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న రైతు భరోసా సంక్షేమ పథకాలు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వీఆర్వో గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజనుల న్యాయ అవగాహన సదస్సు



విశాలాంధ్ర -పార్వతీపురం: మన్యం జిల్లాలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖమంత్రి పీడిక రాజన్నదొర ఆదేశాలతో స్థానిక గిరిజన భవనంలో డా,,పల్లా త్రినాధరావు (న్యాయ సలహాదారు ట్రైబల్ వెల్ఫేర్, అమరావతి) ఆధ్వర్యంలో గిరిజనులకు,గిరిజనసంఘ నాయకులకు న్యాయఅవగాహన సదస్సు ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతాల ఆవిర్భావం,బ్రిటిష్ పాలనలో వచ్చిన షెడ్యూల్ చట్టాలు, భూబదలాయింపు చట్టాలు, షెడ్యూల్ ప్రాంతాల గ్రామాలు ,ఆవాసాలు,తండాలు, పీసా వంటి చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటువంటి కార్యక్రమం నిర్వహణ వల్ల ఎన్నో సందేహాలు నివృత్తి అయ్యేందుకు ఉపయోగపడినట్లు నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో వివిధ గిరిజన సంఘాల నాయకులు,ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమ బావుటా : ఎఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-బెలగాం : విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం నడిపేది అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) అని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బిటి నాయుడు అన్నారు. ఎఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం స్థానిక సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న ఎఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించి, పోరాటాలలో రాటుదేలి, సామ్యవాద సమాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎఐఎస్ఎఫ్) అని, స్వాతంత్రం మా జన్మహక్కని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచింది. నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతిపథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుంది. మార్క్సిజం లెనినిజం ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించు కోవడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణం లో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 87 సంవత్సరాలు పూర్తిచేసుకుని 88వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి నాయకులకు, మాజీ నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూన్నామన్నారు. విద్యార్థి ఉద్యమ బావుట ఎఐఎస్ఎఫ్ అని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య విద్యార్థి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర యోగాసన పోటీలకు పార్వతీపురం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-బెలగాం: రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలకు పార్వతీపురంలో గల సూర్య యోగ సెంటర్ పిల్లలు ఎంపిక య్యారు. ఈ నెల 6వ తేదీన శ్రీ సూర్యపీఠంలో, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలు జరిగాయని అసోషియేషన్ సెక్రెటరీ, సూర్య యోగ సెంటర్ వ్యవస్థాపకులు మోహన గంతాయత్ తెలిపారు. సూర్య యోగ సెంటర్ నుండి దేవి, స్వాతి, రేవతి, ఆర్. హారిక, ఎస్. హారిక, సాయిలక్ష్మి, చరణ్ మరియు గౌతమ్ లు బంగారు మరియు రజత పతాకాలు సాధించి రాష్ట్ర స్థాయికి అర్హత పొందారని తెలిపారు.

డంపింగ్ యార్డ్ సమస్య పాలకులకు పట్టదా ?

జనసేన పార్టీ జిల్లా నాయకులు ఆరోపణ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీలో చెత్త శుద్ధి ఏదని జనసేన పార్టీ నాయకులు ప్రశ్నించారు.శనివారం జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, అన్నా బత్తుల దుర్గాప్రసాద్, తామరఖండి తేజ తదితరులు పార్వతీపురం పట్టణంలోని రాయగడ రోడ్ లో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీని దశాబ్దాలుగా వేధిస్తున్న చెత్త డంపింగ్ యార్డ్ తరలింపు లో పాలకులు అధికారుల చిత్తశుద్ధి లోపించింది అన్నారు. డంపింగ్ యార్డ్ తరలింపుకు పార్వతీపురం మండలంలోని మరి కి, రావికొన బట్టివలస, నర్సిపురం, కొన్నిడివరం తదితర ప్రాంతాలకు తరలిస్తామంటూ పాలకులు, అధికారులు ప్రజలను మభ్య పెడుతున్నారే... తప్ప తరలింపు చేసే పరిస్థితి లేదన్నారు.ఈ తరలింపు పేరుతో స్థల సేకరణ, డంపింగ్ యార్డు ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే లక్షలాది రూపాయలు వృధ్దా చేశారన్నారు. అలాగే ప్రస్తుత డంపింగ్ యార్డ్ వద్ద చెత్త సాగ్రిగేషన్ కోసం షెడ్ల నిర్మాణం పేరుతో లక్షలాది రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారే తప్ప సాగ్రిగేషన్ కనబడలేదు అన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో తయారవుతున్న చెత్తను తీసుకువచ్చి అంతర్రాష్ట్ర ఒడిస్సా రహదారిపై డంప్ చేస్తున్నారన్నారు. దీనివలన ఈ రహదారిలో రాకపోకలు సాగించే వాహన చోదకులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెత్త డంపింగ్ యార్డ్ వలన సమీప జట్టు ఆశ్రమం, వివేకానంద కాలనీ, జగన్నాధపురం ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. అయితే చెత్తలో పొగ మంటలు, లేదంటే రోడ్డుపై కుప్పలు తదితర వాటితో ప్రజలకు నిత్యం అవస్థలు తప్పడం లేదన్నారు. చెత్త డంపింగ్ యార్డ్ తరలించకపోవడం వలన పార్వతీపురం పట్టణం రాయగడ రోడ్డు వైపు పెరిగే పరిస్థితి లేదన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేసేందుకు ప్రజలు ముందుకు రావడం లేదన్నారు. అలాగే దాదాపు కోటి రూపాయలతో నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థానం వృథాగా ఉందన్నారు. చెత్త డంపింగ్ కు స్థలం చాలకపోవడంతో సమీపంలోని చెరువును కబ్జా చేస్తున్నారన్నారు. మున్సిపల్ యంత్రాంగం రోడ్డుపై చెత్త వేయడం, చెరువులు కబ్జా చేయటం తదితరు పనులు చేసి నిబంధనలను ఉల్లంఘిస్తోందన్నారు. చిన్నచిన్న గ్రామాల్లో సైతం తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సంపద కేంద్రాలను నిర్వహిస్తూ వర్మి కంపోస్ట్ లాంటి సంపద తయారు చేస్తున్నాయన్నారు. కానీ పార్వతీపురం మున్సిపాలిటికి అదేమీ పట్టడం లేదన్నారు. కనీసం సంపద కేంద్రం నిర్వహణ శాగ్రిగేషన్ తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం తదితరవి చేయకపోవడం ప్రజల దౌర్భాగ్యం అన్నారు. ఇక మున్సిపాలిటీలో మురుగు కాలువల్లో పూడుకు తీత పనులతో పాటు పలు వీధుల్లో మురుగు కాలువలు ఏర్పాటు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మొత్తంగా పాలకులు, అధికారుల్లో చెత్తశుద్ధి లోపించిందని ఆరోపించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి చెత్త డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

గ్రంథాలయ ఉద్యమ రూపశిల్పి రంగనాథన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఎస్ఆర్ రంగనాథన్ గ్రంథాలయ ఉద్యమ రూపశిల్పి అని ఆంధ్ర విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.ప్రభాకర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం సందర్భంగా గురజాడ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో అప్పటి ఉపకులపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కోరిక మేరకు ఒక లక్ష పుస్తకాలకు రంగనాథన్ కేటలాగ్ తయారుచేసారని, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో లైబ్రరీ సైన్సెస్‌లో బ్యాచులర్ డిగ్రీ, మాస్టర్ డిగ్రీలను ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్‌ను లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, గురుప్రసాద్‌లు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ స్వరూప, ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఎం సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, సారా వంటి మత్తుపదార్థాలు దిగుమతి కాకుండా వాహన తనిఖీలు

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ ధర్మారావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలోని ఎస్.కోట-అరకు ప్రధాన రహదారిలో బొడ్డవర చెక్‌పోస్ట్ వద్ద విజయనగరం జిల్లాలోని వివిధ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ అధికారులు, పోలీసు సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సెబ్ సీఐ ఎస్.ధర్మారావు మాట్లాడుతూ విజయనగరం జిల్లా అడిషనల్ ఎస్పీ అస్మాఫర్హాన్ ఆదేశాలు మేరకు ఏజెన్సీ ప్రాంతాల నుండి గంజాయి వంటి మత్తుపదార్థాలు ఎస్.కోట, విజయ నగరం వైపు దిగుమతి కాకుండా ఇటుగా వచ్చే వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనికీలు చేపడుతున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో నిషేదిత గంజాయి, నాటుసారా వంటి మత్తుపదార్థాలు ఎప్పటికప్పుడు దిగుమతి కాకుండా ప్రధాన రహదారిలోని పలు జంక్షన్లలో ఆకస్మికంగా వాహన తనికీలు, అనుమానిత వ్యక్తుల తనిఖీ చేపట్టినట్లు సీఐ ధర్మారావు వెల్లడించారు. ఇక ప్రజలు ఎవరైనా గంజాయి, నాటుసారా వంటివి అక్రమ రవాణా జరుగుతున్నట్టు తెలిసినట్టయితే సెబ్ నెంబరు 1500కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీబ్ ఎస్.ఐ ఎన్. రమ్యశ్రీ, వివిధ సెబ్ స్టేషన్ల అధికారులు, పోలీసులు ఈ తనికీల్లో పాల్గొన్నారు..

ప్రతి ఇంటిపైనా జాతీయ జెండా ఎగురవేయాలి

బీజేపీ జిల్లా నేత దొడ్డి సూర్యారావు పిలుపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : 1947, ఆగస్టు15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వస్తున్న ఆగస్టు 15వ తేదీ వరకు ప్రతి ఇంటిపైనా జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ జిల్లా నేత దొడ్డి సూర్యారావు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఎస్.కోట పట్టణ శివారు గదబూరు గిరిజన కాలనీలో భారతీయ జనతా పార్టీ నాయకులు డి.సూర్యారావు, దాశెట్టి దాశరథి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా దేశభక్తి, జాతి ఐక్యమత్యం, జాతి సమగ్రత, జాతీయభావం గురించి గిరిజనులకు అవగాహన కల్పించారు. నేటి నుండి 15వ తేదీ వరకు ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎదురువేయాలని సూచించారు. గిరిజనులకు ఉచితంగా జాతీయ జెండాలను సూర్యారావు పంపిణీ చేసి గిరిజనులకు ముందస్తుగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

సత్యనారాయణ స్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: అధిక శ్రావణం ఏకాదశి పర్వదినం సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రం చిన్న అన్నవరం శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఆలయంలోని స్వామి వారి సన్నిధిలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఎంతో వైభవంగా జరిపించారు. వ్రతాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో గజమాలలతో అలంకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు భారీ అన్న సమారాధన జరిపించారు. విజయనగరం పూల్బాగ్ కాలనీకి చెందిన భక్తుడు పి అరుణ్ కుమార్, ఉమా కల్యాణి దంపతులు అన్న సమారాధనకు అవసరమైన విరాళం అందజేశారు. ఆలయ ధర్మకర్త కొండేటి సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

ఓటరు జాబితా సవరణకు ఇంటింటి సర్వే వేగవంతం చేయండి : బిఎల్ఓ లకు తహశీల్దార్ ఐజాక్

విశాలాంధ్ర-వంగర : ఓటరు జాబితా సవరణకు సంబంధించి ఇంటింటి సర్వేను ఈనెల 21వ తేదీలోగా పూర్తయ్యేలా వేగవంతం చేయాలని తహశీల్దార్ ఐజాక్ ఆదేశాలు జారీచేశారు. శనివారం మండలంలో సంగాం,మెట్ట మగ్గూరు గ్రామాల్లో ఆయన బీఎల్ ఓలు ఇంటింట ఓటర్ జాబితా సవరణ చేస్తున్న కార్యక్రమాన్ని ఆయన వెళ్లి పరిశీలించారు. వారివెంట వెళ్లిన తహశీల్దార్ ఐజాక్ వారికి తగు సూచనలు చేశారు. ఓటరు జాబితా సవరణకు ఇంటింటి సర్వే వేగవంతం చేయాలని ఈ నెల 21 లోపు పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. బీఎల్వోలు, ఇంటింటి సర్వేకు వెళ్లేటప్పుడు బీఎల్వోలు తప్పనిసరిగా బీఎల్ఏలను వెంట తీసుకుని వెళ్లాలన్నారు. వలంటీర్లను లేదా ఇతరులను తీసుకెళ్ళరాదని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో మార్పులు-చేర్పులు రెండుశాతం కంటే మించి ఉండరాదన్నారు. ఒకే డోర్ నెంబరులో 10 మందికి మించి ఓటర్లుంటే పునఃపరిశీలన చేయాలన్నారు. ఇటీవల కాలంలో మరణించిన వారి పేర్లను తొలగించాలని చెప్పారు. అంతేకాకుండా శాశ్వితంగా ఇతర చోట్ల వెళ్లిపోయిన ఓటర్లను తొలగించాలని వారికి సూచించారు. ఓటరు జాబితా సవరణ పూర్తి పారదర్శకతతో చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఇటీవల ఆదేశించిందని చెప్పారు. ఇంటింటి సర్వేలో ఎక్కడైనా పొరబాట్లు జరిగినట్లు గుర్తిస్తే, వెంటనే సంబంధిత పోలింగ్ ఏజెంట్ల ద్వారా బీఎల్వోల స్థాయిలో పరిష్కరించుకోవాలన్నారు.ఇంటింట సర్వే సక్రమంగా చేయనటువంటి బీ ఎల్ ఓ లుపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

డాక్టర్ మూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి బొత్స

విశాలాంధ్ర- గజపతి నగరం : గజపతినగరం సీనియర్ వైద్యులు డాక్టర్ బి ఎస్ ఆర్ మూర్తి ఇటీవల మరణించిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను శనివారం మధ్యాహ్నం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనా రాయణ గజపతినగరం ఎమ్మెల్యే అప్పల నరసయ్య లు పరామర్శించారు ముందుగా డాక్టర్ మూర్తి చిత్రపటానికి మంత్రి బొత్స పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తవుడు వైసీపీ నేతలు బూడి వెంకట్రావు ప్రభూజి కరణం ఆదినారాయణ గేదెల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సీతం లో జరిగిన జాతీయ లైబ్రేరియన్స్, అంతర్జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ లైబ్రేరియన్స్ దినోత్సవం మరియు అంతర్జాతీయ యువజన దినోత్సవం ఘనంగా జరిగాయి. లైబ్రరీ, ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్, మరియు హెబిఎస్ విభాగాల అధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పలువురు లైబ్రేరియన్స్, సీతమ్ లోని విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. లైబ్రరీ సైన్స్ పితామహుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్ లైబ్రరీ రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మ దినమును ప్రతి సంవత్సము ఆగస్ట్ 12న జాతీయ లైబ్రేరియన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం, డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్,అసోసియేట్ ప్రొఫెసర్ డా. జి.ప్రభాకర్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ యువత ఎలా ఉండాలి, వారి ఆలోచన తీరు ఎలా మెరుగు పరుచుకోవాలని, మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలని, వారు భవిష్యత్తులో ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలనీ,గ్రంధాలయ గొప్పతనాన్ని, పుస్తకం గొప్పతనాన్ని, వివరిస్తూ ఉపన్యాసం ఇచ్చారు.సితం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సామాజిక బాధ్యత, వారికి సంభందించిన సాంస్కృతిక, చట్టపరమైన సమస్యలపై యువతకు అవగాహన కల్పించడమే ఈ జాతీయ యువజన దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. డి.వి. రామమూర్తి మాట్లాడుతూ ఒక లైబ్రరీ విజ్ఞానానికి ఆలయమని జ్ఞానం సంరక్షించబడుతున్న ప్రదేశమని, కొత్త ఆలోచనలతో జ్ఞానం విస్తరిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ యువజన మరియు గ్రంధాలయ దినోత్సవంలో భాగంగా కళాశాల విద్యార్థులకు జామ్ సెషన్, టగ్ ఆఫ్ వార్, చెస్ వృక్షాసనం మొదలైన పోటీలు నిర్వహించి విజేతలకు ముఖ్య అతిధి చేతుల మీదుగా బహుమతులు అందుజేశారు. ఇటువంటి ఆసక్తి కరమైన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నందుకుగాను సత్య విద్యా సంస్థల చైర్మన్ బొత్స సత్యనారాయణ, సెక్రటరీ అండ్ కరెస్పాండెన్స్ డా. బొత్స ఝాన్సీ లక్ష్మి అభినందనా సందేశాలు తెలిపారు.

డా॥ వరలక్ష్మి స్కూల్లో అలరించిన స్వాతంత్ర్య సమరయోధుల వస్త్రధారణ పోటీలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలంలోని భవాని నగర్ గ్రామంలో గల డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య సమర యోధుల నమూనా వస్త్రధారణ పోటీలు అలరించాయి. కిండర్ గార్డెన్ విద్యార్థులు వివిధ రకాల స్వాతంత్ర సమర వీరుల వేషధారణలతో, వారి నినాదాలతో అందరినీ అలరించారు. నేటి తరానికి స్వాతంత్ర అమరవీరుల గొప్పతనాన్ని తెలియజేసే విధంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఆహూతులను ఆకట్టుకుంది. చిట్టి పొట్టి చిన్నారులు తమ ఆటపాటలతో, వారి వేషధారణలతో అందరినీ నవ్వులతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఖండిపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు మాట్లాడుతూ పిల్లల్ని ఉత్తేజపరిచే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని, అధ్యాపక బృందాన్ని తల్లిదండ్రులు కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండిపల్లి రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలాన్ని గుర్తిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. కిండర్ గార్డెన్ విద్యార్థులు జాతీయ చిహ్నాములు, స్వాతంత్ర వీరుల వేషధారణలు, దేశభక్తి గీతాలతో నృత్య ప్రదర్శన చేసి అందరినీ అలరించారు.

వరిగట్లపై బహుళ పంటల సాగును చేపట్టాలి

ప్రకృతి వ్యవసాయ రీజనల్ అధికారి హేమసుందర్

విశాలాంధ్ర, శృంగవరపుకోట : వరి పంట సాగు చేస్తున్న గట్లపై బంతి, కంది, చిక్కుడు, బెండ వంటి బహుళ పంటలను వేయడంతో పాటు పసుపు త్రిస్టార్ పళ్ళాలు, జీవామృతం కవర్లు ఏర్పాటు వల్ల వరిని ఆశించి నష్టం చేసే పురుగులు, చీడపీడల బెడద చాలా వరకు తగ్గుతుందని ప్రకృతి వ్యవసాయ రీజనల్ అధికారి జి.హేమసుందర్ సూచించారు. ఎస్.కోట మండలంలోని వినాయకపల్లి గ్రామంలో జి.హేమసుందర్ పర్యటన చేసి వరి క్షేత్రాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్2ఎస్ కాంపాక్ట్ మోడల్ బ్లాక్ ఏర్పాటు కోసం గట్లపై బంతి, కంది, చిక్కుడు, బెండ బహుళ పంటలు సాగు, పసుపు త్రి స్టార్ పళ్ళాలు, జీవామృతం కవర్లు పెట్టుకోవాలని రైతులకు పిలుపు నిచ్చారు. ప్రకృతి వనరుల కేంద్రంలో వృద్ధి ద్రావణం వంటివి రైతులకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ప్రకృతి వనరుల కేంద్ర సిబ్బంది ఉన్నారు.

సాలూరు లో ఉద్యోగ మేళా

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా పదవ తరగతి, రాల రములు మధ్య ఉన్న నిరుద్యోగ యువతకు ఉదయం 9 గంటల నుండి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, సాలూరు నందు జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికుమార్ తెలిపారు. ఈ యొక్క జాబ్ మేళకు రాజి &రామ్ ఎక్స్ట్రీమ్ సోలుషన్స్, ఐ ఎఫ్ ఎల్, హెట్రో, మెడి ప్లస్, ఫ్లిప్ కార్ట్, హెల్త్ కేర్, కంపెనీ ప్రతినిధులు హాజరయ్యి అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు.కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతకు తమ వివరములను ఏ.పి.ఎస్ ఎస్ డి సి సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే,ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరు కావలన్నారు. మరిన్ని వివరములకు 8555909899,7993795796 నందు సంప్రదించాలన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి వేడుకలు

విశాలాంధ్ర-సీతంపేట: వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వరుని దర్శించుకుని, స్వామి ఆశీస్సులను పొందారని వేద పండితులు తెలిపారు. ఆలయం ఆవరణలో బలద గ్రామస్తులతో భజనలు, మహిళలు కోలాటాలతో దేవాలయం ప్రాంగణం హిందూ సంస్కృతి, సాంప్రదాయాలతో నందడిగా మారింది. అదేవిధంగా సుమారు 1000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ మజ్జి సత్యం, దేవాలయ సిబ్బంది రెడ్డప్ప, అన్న వితరణ దాతలు కే అమల, తవిటి నాయుడు, పెద్దోడు మాస్టర్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దశపర్ని కాషాయంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర -గుర్ల: మండలం జమ్మూపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో దశపర్ని కషాయాన్ని సూర్య కుమారి తయారు విధానం వివరించారు. ఇది వరి పొలంలో అన్ని రకాల పురుగులు పురుగులు నివారణకి పంట అన్ని దశలలోని పిచికారి చేసుకోవచ్చు దశపర్ని కషాయం రైతులకి అందుబాటులో ఉండే 10 రకాల ఆకులతో జిల్లేడు రెండు కేజీలు కానుగా రెండు కేజీలు ఉమ్మెత్త రెండు కేజీలు సీతాఫలం రెండు కేజీలు జామ రెండు కేజీలు వేప రెండు కేజీలు వావిలాకు రెండు కేజీలు కుంకుడు ఆకు రెండు కేజీలు మారేడాకు రెండు కేజీలు నీలగిరి ఆకు రెండు కేజీలు ఇలా పది రకాల ఆకుల్ని ముద్దలుగా తయారు చేసుకోవాలి వీటితోపాటు పసుపు 1/2 కేజీ వెల్లుల్లి కేజీ పచ్చిమిర్చి కేజీ పొగాకు కేజీ పసుపు రెండు కేజీలు ఆవుపేడ ఒక డ్రమ్ము తీసుకొని150 లీటర్లు తీసుకొని అందులో ఇవన్నీ కలుపుకోవాలి ప్రతిరోజు ఉదయం సాయంత్రం కలుపుకోవాలి ఇది 41 రోజులకి తయారవుతుంది దీనిని రసం పీల్చే పురుగులు దొంగల పురుగులు కాయ కొమ్మ తులసి పురుగులు నివారణ కొరకు వంద లీటర్ నీటికి ఆరు లెటర్లు దశపర్ని కాషాయాన్ని కలుపుకొని పంటపై పిచికారి చేయాలి కార్యక్రమంలో గాయత్రి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు సభ్యులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పతకాలను సాధించిన క్రీడాకారులకు బొత్స అభినందనలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థిని ౼ ఎస్. పల్లవి ఇటీవల జరిగిన ఏషియన్ మరియు కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ లో బంగారు పతకాలను మరియు వెండి పతకాలను సాధించినందుకు గాను, కొండ వెలగాడ కు చెందినబి. హారిక కామన్ వెల్త్ లో బంగారు పతకం, ఏషియన్లో కాంస్య పతకం సాధించినందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ, కోచ్ చల్లా రాము ను, పల్లవిని మరియు హారికను అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలను సాధించినందుకు గాను అభినందించారు. పల్లవి మరియు హారిక ఈ పతకాలను సాధించడానికి ఎంతో అంకిత భావం తో సాధన చేసి తమ లక్ష్యం పైనే దృష్టి పెట్టడం వల్లనే ఇంతటి విజయాన్ని సాధించ గలిగారిని అన్నారు. విద్యార్థులు ఇటువంటి వారిని చూసి స్ఫూర్తిని పొందాలని కోరారు. విద్యార్థులు ఈ దశ లోనే ఏదైనా సాధించగలరు అని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో . అభినందనలు తెలియ చేస్తూ భవిష్యత్తు లో ఇంకా ఎన్నో పతకాలు అంతర్జాతీయ స్థాయిలో తీసుకోని రావాలని కోరారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో' అంతర్జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీ సాయికృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని శనివారం ఉదయం స్థానిక అయ్యన్న పేట జంక్షన్ వద్దనున్న క్లబ్ నడక మైదానంలో క్లబ్ అధ్యక్షుడు చెల్లారి శ్రీనివాసరావు(సి. హెచ్.రమణ) నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా క్రీడారంగంలో దేశం గర్వించదగ్గ పేరు ప్రఖ్యాతలు సాధించిన క్రీడాకారులను తీర్చిదిద్దిన వెయిట్ లిఫ్టింగ్ కోచ్ కొండ వెలగాడకు చెందిన చల్లా రాము, కామన్ వెల్త్ ఆటల్లో పతకాలు సాధించిన పల్లవి, జి.ఆనంద్ బాక్సింగ్ లో ఛాంపియన్ షిప్ సాధించిన దేవా కు క్లబ్ పెద్దలంతా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన డిస్ట్రిక్ట్-102 గవర్నర్ కర్రోతు సత్యం, క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు మాస్టారు మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముకని, యువతంతా వారివారి రంగాలలో ప్రతిభా నైపుణ్యాలతో రాణించడం వలన దేశ ప్రగతికి సోపానాలని అన్నారు. డిస్ట్రిక్ట్ 102 ఎలక్ట్ గవర్నర్ శ్రీరామ్మూర్తి, రీజనల్ కౌన్సిలర్-3 కె.ఎర్నాయుడు, వాకర్స్ ఉద్యమకారులు నాలుగెస్సల రాజు, క్లబ్ కార్యదర్శి కె.సత్యనారాయణ, క్లబ్ పెద్దలు పిన్నింటి సూర్యనారాయణ,క్లబ్ గౌరవ సలహాదారులు ఎ. తిరుపతిరావు, ఉపాధ్యక్షుడు వై.నలమహారాజు, క్లబ్ పెద్దలు వల్లూరి శ్రీను,జనార్ధన్ మాష్టారు,మాతా బుజ్జి,పైడయ్య, ఆర్.సి.హెచ్. అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నా భూమి-నాదేశం విజయవంతం చేయాలి : ఎంపీపీ ఎంపిడివో

విశాలాంధ్ర-వంగర : ఆగస్టు 8 నుండి ఈ నెల 20 వరకూ తలపెట్టిన నా భూమి-నాదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ సురేష్ ముఖర్జీ, ఎంపీ డివో వి. శ్రీనివాసరావు, ఏపీవో సత్యవతి ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎం జీ ఎన్ ఆర్ జీఎస్ సిబ్బంది తదితరలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నా భూమి నాదేశం'ను విజయవంతం చేయాలని సమావేశంలో కోరారు. ఈ నెల 9 నుంచి 20వ తేదీ వరకు మండల వ్యాప్తంగా నా భూమి-నా దేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నా భూమి-నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం అనే ప్రత్యేక కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా అన్ని ప్రాంతాల్లో చేపట్టాలని సూచించారు. దేశ సంక్షేమం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్థానిక మహనీయులు, సాహసవంతులు, వీరులను స్మరించుకోవాల్సి ఉందన్నారు. నా భూమి నా దేశం (మేరి మాటి మేర దేశ్), జగనన్న సురక్ష గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, హసింగ్ ఈకేవైసీ తదితర అంశాలపై నిర్వహించి, మాట్లాడుతూ నా భూమి నా దేశం కార్యక్రమం ఆగస్టు 9 నుంచి దేశవ్యాప్తంగా జరగబోతోందని, విజయవంతం చేసేందుకు సిద్ధమవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇందులో ఆరు ఆంశాలు ఉంటాయ ని తెలియజేశారు. శిలాఫలకాలను ఏర్పాటు చేయడం, ప్రతిజ్ఞ చేయడం, మొక్కలు నాటడం, వీరులకు వందనం, జాతీయ జెండాను ఎగురవేయడం, మట్టిని సేకరించాలన్నారు. ఆగస్టు 9 కల్లా గ్రామ, మండల స్థాయిల్లో శిలాఫలకాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధుల సమక్షంలో వలంటీర్ల సేవలను వినియోగించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొనబోయే ప్రతి ఒక్కరూ శిలాఫలకం దగ్గర లేదా నాటిన మొక్కల దగ్గకార్యక్రమంలో పాల్గొనబోయే ప్రతి ఒక్కరూ శిలాఫలకం దగ్గర లేదా నాటిన మొక్కల దగ్గర సెల్ఫీ తీసుకు ని సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల న్నారు. శిలాఫలకం దగ్గర ప్రతిజ్ఞ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అటవీశాఖతో సమన్వయం చేసుకుని మూడో అంశమైన మొక్కలు నాటాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతా ల్లో ఉన్న స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించడం నాల్గవ కార్యక్రమంగా ఉంటుందన్నారు. ఐదవ అంశంగా ఆగస్టు 15న జాతీయ జెండాను ఎగురవేయాలని, ఆరో కార్యక్రమంలో భాగంగా మండలాల్లో మట్టిని సేకరించాలని అధికారులను ఆదేశించారు.

గడప గడపలో డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : నగరంలోని 25వ డివిజన్ రంగాల వీధి రామ మందిరం నుండి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ఆయన రాకను పురస్కరించుకుని స్థానికులు, వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలతో సత్కరించారు. ఇంటింటికి వెళ్లి కుశల ప్రశ్నలు వేస్తూ ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల స్పందనను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందడంతో స్థానికుల్లో ఆనందం వ్యక్తం అయింది. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా తమ ఖాతాలకు జమ కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ నగరంలో అన్ని ప్రాంతాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపట్ల ప్రజల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. అవినీతి, లంచగొండితనం లేకుండా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా నేరుగా పథకాలన్నీ లబ్ధిదారుల ఖాతాలకే జమ కావడంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. నగరంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామిచేస్తున్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో అన్ని ప్రాంతాలు గతానికి భిన్నంగా మారుతున్నాయన్నారు. ప్రధాన జంక్షన్లను అభివృద్ధి చేయడమే కాకుండా ఎన్నో ఏళ్లనాటి సమస్యలను కూడా పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత చూపడం అభినందనీయం అన్నారు. నవరత్నాల అమలులో భాగంగా అమ్మ ఒడి, ఆసరా, చేయూత, వాహన మిత్ర, సున్నా వడ్డీ వంటివి మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని అంశాలను దాదాపుగా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఆయనను మరోసారి ముఖ్య మంత్రిగా, శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్రస్వామిని మరోసారి గెలిపించాలని కోరారు .వైసిపి నాయకులు యద్ల రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలన పట్ల అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలలో స్పందన ఏ విధంగా ఉందో తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చక్కటి వేదిక వంటిదని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా పథకాలు అందుతున్నాయా లేదా అని నేరుగా ప్రజల్ని అడిగి తెలుసుకోవడం ఎన్నడూ లేదని అన్నారు. అందిస్తున్న పథకాలు అవినీతి రహితంగా ఉండడంతో ప్రభుత్వం ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లి ప్రజాస్పందన తెలుసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదారి రుక్మిణి,జోనల్ ఇన్చార్జ్ బోడాసింగి ఈశ్వరరావు,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు జిల్లా పర్యటన సక్సెస్ ను ఓర్వలేకే మాజీ మంత్రి పుష్పశ్రీవాణి సెటైర్లు

-గిరిజన మంత్రులుగా ఉండి ఒక్కసారి కూడా ఐటీడీఏ మీటింగులు పెట్టని వారు మమ్మల్ని విమర్శించడమా?
- టిడిపిలో దళిత, గిరిజన మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఉండే గౌరవం వైసీపీలో ఉందా? : సంధ్యారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం: ఈనెల 9, 10తేదీల్లో టీడీపి అధినేత చంద్రబాబు నాయుడు మన్యంజిల్లాలో తోటపల్లి ప్రాజెక్టు సందర్శన కోసం విచ్చేసిన పర్యటన విజయవంతం కావడంతో చూసి ఓర్వలేక మాజీమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ఎగతాళి మాటలు ఆడుతున్నారని జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి, కురుపాం నియోజక వర్గ ఇంచార్జి తోయక జగదీశ్వరిలు ధ్వజమెత్తారు.శనివారం పార్వతీపురం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి జగదీశ్ తో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. కురుపాం నియోజకవర్గంలోని ఉల్లిభద్ర, తోటపల్లి సందర్శనలో చంద్రబాబుప్రయాణించే వాహనంపై ఒకవైపు ఆయన నిలబడి, మరో వైపు తామిద్దరం ఉండి గిరిజనులను, టీడీపి అభిమానులను అభివాదంచేస్తూ నెమ్మదిగా ముందుకు వెళ్లడాన్ని చూసి ఓర్వలేక పుష్పశ్రీవాణి గిరిజన మహిళ ప్రతినిదులంటే చంద్రబాబుకు చిన్నచూపని, మహిళలు వాహనంపై వేలాడి ఉన్నట్లు పత్రికల్లో రాయించడంపై వారు స్పందించి మాట్లాడారు. తమ అధినేత చంద్రబాబు ఆయనతోపాటు తమకు సమావేశ స్థలానికి వచ్చే గిరిజనులను అభివాదం చేయడానికి ఇచ్చిన అవకాశమని, దీన్ని చూసి ఆమెకు కడుపు మంట కలిగిందన్నారు. తమను ఆయన వాహనంలో ఎక్కించి, ఆయన ప్రక్కనే కూర్చోబెట్టి నియోజక వర్గ, జిల్లాలో సమస్యలగూర్చి అడిగిన చంద్రబాబు నాయుడు తీరును వారు ప్రశ్నించడానికి అర్హులేకాదన్నారు.ఉల్లిభద్రలోమీటింగువద్ద పవర్ ప్రెజంటేషన్ ఇస్తున్న సమయంలో తెరకు అడ్డుగా ఉన్న తమను పక్కకు వెళ్ళండని చంద్రబాబు చెప్పగా దానిపై కూడా ఒక ఛానల్ లేనిపోని విధంగా ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఉల్లిభద్రలో రైతుల సమస్యలను,గిరిజనుల సమస్యలని తెలుసుకోవడానికి ముఖాముఖి నిర్వహించారని, ఆసమయంలో ఇద్దరు మాజీ కేంద్రమంత్రులు,రాష్ట్ర, జిల్లా మాజీ మంత్రులు, రెండు జిల్లాల పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యేలు, మాజీఎమ్మెల్యేలు, తాము ఎదురుగా కూర్చుని ఉండటంపై పుష్పశ్రీవాణి సానుభూతి ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు గిరిజన సంక్షేమశాఖ మంత్రులుగా పనిచేసిన ఒక్కసారిగా ఐటీడీఏ మీటింగులు పెట్టిన దాఖలాలు లేవన్నారు. ఐటీడీఏలు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాయితప్ప వాటికి నిధులు కేటాయించిన దాఖలాలు లేవన్నారు.గిరిజనులు కోసం ఐటీడీఏలను టీడీపి ప్రభుత్వంలో ఎన్టీరామారావు ఏర్పాటుచేయగా, వాటిద్వారా పెద్దఎత్తున గిరిజనులకు సంక్షేమపథకాలను అందజేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అత్యంత విలువైన పదవులు సలహాదారులలో హరిజన, గిరిజనులలో ఒకరికైన ఇచ్చారాఅని వారు ప్రశ్నించారు. హరిజన, గిరిజన ఎమ్మెల్యేలకు టీడీపీ ప్రభుత్వంలో ఎంతో ప్రాధాన్యత చంద్ర బాబు ఇచ్చేవారని, ఇప్పుడు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఇస్తున్న ప్రాధాన్యత అందరికీ తెలిసిందేనని అన్నారు. ఇటీవల మన్యం జిల్లాలో సీఎం జగన్ పర్యటనలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా ఉన్న రాజన్నదొరకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం అందరికీ తెలిసిందేనన్నారు. టీడీపి ప్రభుత్వం వచ్చాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొదటిసారి ఎమ్మెల్సీ ఇవ్వడంతోపాటు పోలిట్ బ్యూరో సభ్యురాలుగా, ఇప్పుడు మన్యంజిల్లా పార్టీకి అధ్యక్షురాలిగా తనను చంద్రబాబు నియమించిన అంశాన్ని గుమ్మడి సంధ్యారాణి గుర్తు చేశారు. టీడీపి అదినేత అప్పుడు, ఇప్పుడు కూడా ఎప్పుడూ ఫోన్ చేసిన తమతో మాట్లాడతారని, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ హరిజన, గిరిజన ఎమ్మెల్యేలకు అప్పాయింట్ కూడా ఇవ్వరన్నారు. గిరిజన మంత్రిగా ఉన్న సమయంలో తన నియోజకవర్గ కేంద్రం కురుపాంలో పాము కాటు వల్ల ఒకవిద్యార్థి చనిపోయిన, ఇటీవల మరోపాఠశాలలో ఇంకో విద్యార్థికి పాముకాటు వేయడం చూస్తే నాడు-నేడు ద్వారా పాటశాలలో జరుగుతున్న అభివృద్ధి ఏమిటని వారు ప్రశ్నించారు. ఎంతో ప్రగల్భాలుపలికి, ఇదిగో అదిగో గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపన అని చెబుతున్న దానికి ఇంకా స్థలసేకరణ కూడా పూర్తి కాలేదన్నారు. ఇటీవల సీఎం మీటింగుకి పాటశాలల పిల్లలను, తల్లిదండ్రులను పెద్ద ఎత్తున తీసుకొని రాగా, తమఅధినేత చంద్రబాబు మీటింగుకి ప్రజలు,అభిమానులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలవచ్చారన్నారు. గిరిజనులకు పెద్ద పీట వేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అన్ని రంగాల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని, అన్నిచోట్ల దీనిపైనే ప్రజలు చర్చించుకుంటున్నారని, త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గద్దెదిగడం ఖాయమని తెలిపారు. ఇదిగో అదిగో పూర్ణపాడు - లాబేసు వంతెన పూర్తి చేస్తామని ప్రకటనలు చేయడం తప్ప అక్కడ ఒరిగిందేమి లేదన్నారు. మరోప్రక్క గుమ్మడిగెడ్డ తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. ఇటీవల కాలంలో గడప గడపకు కార్యక్రమాల్లో పుష్పశ్రీవాణికి గిరిజనులే ఎదురు తిరుగుతున్నారని తెలిపారు. ఇటీవల చోల్లపదంవద్ద నాగావళి నదిని దాటడానికి ఎదురుకర్రలతో కన్నకుమార్తె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో గిరిజనకుటుంబం పడే కష్టాన్ని గుర్తించాలని సూచించారు. ఇటువంటి సంఘటనలు ఎన్నో కురుపాం నియోజకవర్గంలో జరుగుతున్న పూర్ణపాడు వంతెన పూర్తిచేసే చర్యలు తీసుకోవడం లేదన్నారు. మీఇంటిని మీరు సరిచేసుకొని మాఅధినేతపై, మాపై విమర్శలు చేయండని సూటిగా అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ పార్టీ అధ్యక్షులు రవికుమార్,కొల్లి తిరుపతిరావు, కోలామధు, కోలా బాబు, డొంకాడ రామకృష్ణ, మరిశర్ల కార్తీక్, గొరజాన చంద్ర మౌళి, సిరిపురపు భాస్కరరావు, పాలకొండ రాజశేఖర్లు పాల్గొన్నారు.

పేద, మధ్య తరగతి ప్రజలకు అనుకూలంగా టీడీపీ మేనిఫెస్టో

మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: తెలుగుదేశం పార్టీ ఈదఫా పేద, మధ్య తరగతి ప్రజలకు అనుకూలంగా వుండే మేనిఫెస్టోను రూపొందించిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జీఎస్ నాయుడు అన్నారు. శృంగవరపుకోట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట మాజీ మంత్రివర్యులు స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు జ్ఞాపకార్థం, కోళ్ల పైడితల్లి అమ్మ ఆశీస్సులతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ద్వారా శనివారం మధ్యాహ్నం పేదలకు ఉచితంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీఎస్ నాయుడు మాట్లాడుతూ గ్రామాలభివృద్ధే టీడీపీ ప్రణాళిక అని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో అభివృద్ధి ఎండమావిగా తయారయిందని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు సరిపల్లి రామకృష్ణ, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడిపి రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, ఎస్.కోట గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), ఐటీడిపి నియోజకవర్గ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), విశాఖ టీడీపీ పార్లమెంటరీ గవర సాధికార సమితి సభ్యులు శిలపరశెట్టి అయ్యప్ప శేఖర్, యువత ఎస్.టి.ఆర్, పెదగాడ రాజు, పండు, బడిగంట రవీంద్ర, హైటెక్ సురేష్, గనివాడ బంగారు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కురుపాం పంచాయతీ కి చేరిన గజరాజులు

విశాలాంధ్ర-కురుపాం: మేజర్ పంచాయతీ కురుపాం పరిదిలో గల పూతికవలస సీతంపేట,కాతం దొర వలస ,పాతకురుపాం గ్రామాల మధ్యలో ఏడు ఏనుగులు గుంపు సంచారం చేస్తూ ప్రజలకు భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఈగుంపులో నాలుగు పెద్ద ఏనుగులు మూడు పిల్ల ఏనుగులు ఉన్నాయి. మిగిలిన ఒక పెద్ద ఏనుగు హరి పాత మార్కొండ పుట్టి దగ్గర ఉన్నట్లు అటవీశాఖ సిబ్బంది తెలిపారు. ప్రస్తుతం పామాయిల్, అరటి తోటలు ,వరి పొలాల్లో సంచరిస్తూ ఉన్నాయి. ఎప్పుడు ఎలాంటి హానీ కరమైన సంఘటన కు పాల్పడతాయోనని ఆయా గ్రామాల్లో ప్రజలు భయపడుతున్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-జామి: తమతో పాటు చదువుకున్న స్నేహితుడు అకాల మరణానికి గురవడంతో ఆ కుటుం బాన్ని ఆదుకునేందుకు నాటి స్నేహితులు ముందుకు వచ్చారు. మండల కేంద్రమైన జామిలోని పెద్దవీధికి చెందిన సుంకరి శ్రీనివాసరావు అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. తమ స్నేహితుడి మరణాన్ని తెలుసుకున్న జామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1996- 97 బ్యాచ్ కి చెందిన తోటి విద్యార్థులంతా కలిసి శనివారం సాయంత్రం తమ స్నేహితుడు శ్రీనివాస్ తల్లి అమ్మజీని పరామర్శించారు. అనంతరం స్నేహితులంతా కలిసి రూ.15వేల నగదును, చీర, పలు రకాల పళ్ళను ఆమెకు అందజేశారు. అనంతరం వారంతా తమతో చదువుకున్న మరో స్నేహితురాలు తూతిక హేమలతకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకొని ఆమెకు రూ.5వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖాన్, లక్ష్మి, బత్తుల శ్రీను, అప్పలనాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో' అంతర్జాతీయ యువజన దినోత్సవం



విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : అంజనీపుత్ర చిరం జీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని శనివారం ఉదయం కె.ఎల్.పురం రితిక్ డాన్స్ స్టూడియోలో క్లబ్ వ్యవస్థాపక ధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా సమాజ సేవలో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ప్రముఖ సంఘ సేవకుడు, పట్టణంలో ఎక్కువగా రక్తదానం చేస్తూ, రక్తదాన శిబిరాల నిర్వాహకులు త్యాడ ప్రసాద్ పట్నాయక్, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడుగా పలు సేవాకార్యక్రమాలు చేస్తున్న చెల్లూరి శ్రీనివా సరావు(సి.హెచ్. రమణ), ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు డాన్స్ కాంపిటీషన్స్ లో ప్రతిభను కనబరుస్తున్న ప్రముఖ డాన్స్ మాస్టర్ రితిక్ కు ముఖ్య అతిథులుగా హాజరైన డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కర్రోతు సత్యం, క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు మాస్టారు సత్కరించారు.కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ఉద్యమ కారులు తాడ్డి ఆదినారాయణ, వై.నలమహారాజు, శ్రీను పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ & డైమండ్స్ లో వెండి ఆభరణాల ప్రదర్శన



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆగష్టు 12 నుండి 20 వరకు మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూంలో ప్రవేశపెడుతుంది "వెండి ఆభరణాల ప్రదర్శనను శనివారం ముఖ్యమైన వినియోగదారులు, మలబార్ గోల్డ్ & డైమండ్స్ మానేజ్మెంట్ రహ్మాన్ అండ్ సురేష్ కుమార్, టీం మెంబెర్స్ మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భాగంగా ప్రతి రూ॥ 5000 /- వెండి ఆభరణాల కొనుగోలు పై రూ.500 /- ప్రత్యేక తగ్గింపు మరియు వెండి వస్తువుల పై ప్రత్యేకమైన ఆఫర్లను పొందగలరు. ఈ ప్రదర్శన కేవలం మలబార్ గోల్డ్ & డైమండ్స్ విజయనగరం షోరూంలో ఆగష్టు 12 నుండి 20 వరకు నిర్వహిస్తున్నట్లు రెహమాన్ అండ్ సురేష్ కుమార్ తెలిపారు పట్టణ ప్రజలందరూ దయచేసి ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలన్నారు.

పేకాట స్థావరంపై పోలీసు దాడులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం శివరామరాజు పేట గ్రామ సరిహద్దులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై సబ్ ఇన్స్పెక్టర్ జె. తారకేశ్వరరావు, పోలీసు సిబ్బంది కలసి శనివారం దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.3,020ల నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు.

పార్వతీపురం తెలుగుదేశం పార్టీలో ధిక్కార స్వరం

- పార్టీ నిర్ణయంపై టిడిపి సీనియర్ నాయకులు ఉదయభాను ఆగ్రహం
- ఇన్‌ఛార్జి మార్పుతో తీవ్ర నష్టం

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నూతన ఇంఛార్జిగా కొత్త మొఖం రావటంతో టిడిపి సీనియర్ నాయకులు గర్భాపు ఉదయభాను తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా టిడిపి పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులను వదిలి పెట్టి ముక్కు మొహం తెలియని వ్యక్తిని పార్టీ ఇంచార్జిగా నియమించడంపై టిడిపి సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే టికెట్ ఆశావహులు గర్భాపు ఉదయభాను తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన శనివారం తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్వతీపురం నియోజవర్గంలో టిడిపి బలోపేతానికి గత కొన్నేళ్లుగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి తీసుకెళ్లానని, తనలాగే చాలామంది పార్టీ కోసం కష్టపడి ఆర్థికంగా నష్టపోయారన్నారు. కష్టపడుతున్న నాకు అధిష్టానం తగిన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్చార్జిగా ఒక వ్యక్తిని నియమిం చేటప్పుడు టిడిపి అధిష్టానం కనీసం సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సర్వేలు ప్రాతిపదికన ఇన్చార్జిని నియమించే చంద్రబాబు నాయుడు ఏ ప్రాతిపదికన ఇక్కడ కొత్త వ్యక్తిని పరిచయం చేశారని ప్రశ్నించారు. అన్ని సర్వేలలో తన పేరు వచ్చినప్పటికి ఏ ప్రాతిపదికన కొత్త వ్యక్తిని ఇంచార్జ్ గా నియమించారని, తపాలా పోస్టులో పంపినట్లు కొత్త వ్యక్తిని పంపారని ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్నా, మా కష్టాన్ని ఎందుకు గుర్తించలేదని ఉదయభాను ప్రశ్నించారు. 2019 నుండి పార్టీ ఉనికి కోల్పోతున్న సమయంలో ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి స్థానిక సంస్థలు, సర్పంచ్ ఎన్నికల్లో తనకు చేతనైన ఆర్థిక సహాయం చేశానని అన్నారు. కోట్లాది రూపాయలుఖర్చు చేసి పార్టీ కోసం పనిచేసి, పార్టీ ఉనికిని చాటుతుంటే ఈనాడు మీరు భవిష్యత్ కు గ్యారంటీ ప్రోగ్రాం పెట్టారని కోట్ల రూపాయలు ఖర్చు చేసిన నాలాంటి వారికి భరోసా లేకపోతే సామాన్యులకు మీరు ఏం భరోసా కల్పిస్తారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల్లోనే వుంటూ ప్రజల్లోనే తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రజల కోసం తన పని తాను చేసుకుపోతానని అన్నారు. పాదయాత్రలు చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రులు అయ్యారని అలాగే లోకేష్ బాబు పాదయాత్ర చేస్తున్నారని మంచి స్పందన వస్తుందని కానీ ఇలా ప్రతీ దగ్గర నియోజకవర్గ ఇంచార్జీలను మార్చుకుంటూ పోతే ఆయనకు కాళ్ల నొప్పులే మిగులుతాయని వాపోయారు. ఇప్పటికైనా సర్వేలను నమ్మే చంద్రబాబు నాయుడు లోకల్ గా సర్వే నిర్వహించి ఎవరి పేరు వస్తే వారికి టిక్కెట్ ఇవ్వాలని కోరారు. అయితే పార్టీ మారుతారా అని విలేకరులు ప్రశ్నించగా కాలమే నిర్ణయిస్తుందని సమాధానమిచ్చారు.

వంగర కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకుఅన్నీ సమస్యలే

విశాలాంధ్ర-వంగర: మండల కేంద్రం వంగర కస్తూరిబా బాలికలు గురుకుల పాఠశాల విద్యార్థులతో సతమత మౌతున్నారు. గత కొన్నేళ్లుగా ఈ సమస్యలు విద్యార్థినలవెంటాడుతున్నాయి. అన్నీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ముఖ్యంగా మొత్తం మానవునికి అవసరమైన మంచి నీటి సమస్య విద్యార్థులను కొన్నాళ్లుగా వెంటాడుతోంది.విద్యుత్ సరఫరా నిలిచిపోతే కనీసం విద్యార్థులు తాగటానికి,విద్యార్థులు స్నానం చేయలటానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం విద్యుత్ కోతలు వల్ల నీటికోసం ఎన్ని ఇబ్బందులను ఎదుర్కోవాలో తెలియనిపరిస్థితి. సుమారుగా 300 మంది విద్యార్థులు ఉన్నటువంటి ఇలాంటి పాఠశాలలో మంచి నీరు దొరకదని విద్యార్థులు, వారితల్లి తండ్రులువ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కమోటార్ తప్ప వేరే మంచినీటి సౌకర్యం లేదని వారావేదన వ్యక్తం చేస్తున్నారు.కరెంట్ సప్లై ఉంటే తప్ప లేకుంటే విద్యార్థుల కు భోజనం కుడా వంట చేయలేని పరిస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవటం లేదని పలువురు మండిపడుతున్నారు.అంతేకాకుండా విద్యార్థులకు టాయిలెట్స్ కుడా విద్యార్థులకు సరిపడే లేకపోవటం తోమహిళా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.అంతే కాకుండా డ్రైనేజీ సమస్య తో పాటు,ఎలక్ట్రికల్ స్థంభాన్ని సిఫ్ట చేయాల్సి ఉంది.లేనిచో దానివల్ల ఇబ్బందులు పడకతప్పదని పాఠశాల సిబ్బంది తెలిపారు. సరియైన డ్రైన్ లేకపోవటం వల్ల వాడుక నీటివల్ల అంతా బురద మయమై దుర్వాసన తదితర వాటితో దోమలు,కంపు కొడుతోందని విద్యార్థులు సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యలను ఈ కస్తూరీ బా బాలికల గురుకుల పాటశాల కు వచ్చిన డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ వి మురళీ మోహన్ రావు దృష్టికి పాఠశాల విద్యార్థు ఆయనకు తెలిపారు.

నేటితో మిషన్ ఇంద్రధనుష్ మొదటి దశ టీకా పూర్తి

డిఐఒ డాక్టర్ జగన్మోహనరావు

విశాలాంధ్ర -బెలగాం: నేటితో మిషన్ ఇంద్ర ధనుష్ మొదటి దశ టీకా కార్యక్రమం పూర్తయిందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన పట్టణ శివారు ఎదురువలస వద్ద వలస కార్మికుల నివాస ప్రాంతాలను, వెంకంపేట, నర్సిపురం గ్రామాలలో మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. వలస కార్మికులతో మాట్లాడి వారి పిల్లల వయస్సుకు తగ్గ వ్యాధి నిరోధక టీకాలు వేయబడినవీ, లేనివీ పరిశీలించి ప్రస్తుతం వారికి ఏ ఏ టీకాలు వేసారో వైద్య సిబ్బందిని ఆరా తీశారు. వారి టీకా కార్డులను పరిశీలించి పూర్తిస్థాయిలో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా అక్కడ పిల్లల ఆరోగ్య పరిశీలన చేసి అవసరమైన మందులు, ఐరన్ సిరప్స్ వారికి అందజేయాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ ఐదేళ్ళ లోపు పిల్లల్లో శతశాతం వ్యాక్సినేషన్ లక్ష్యంగా గత సోమవారం ప్రారంభమైన మిషన్ ఇంద్రధనుష్ టీకా కార్యక్రమం ఆరు రోజులుగా కొనసాగుతూ నేటితో మొదటి దశ పూర్తి కావచ్చిందని, జిల్లా వ్యాప్తంగా 350 సచివాలయాల పరిధిలో ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం 715 వ్యాక్సిన్ సెషన్స్ లలో సుమారుగా 1500 మందికి పైగా పిల్లలకు, గర్భిణీలకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా గతంలో వివిధ కారణాల వలన టీకా వేయబడని వారిని, వలస కార్మికుల నివాసితులు, ఇటుక బట్టీ నివాసితులు, హైరిస్క్ ప్రాంతాల్లో లక్ష్యంగా టీకాలు వేయడం జరిగిందన్నారు. వీరితో పాటుగా ప్రతి బుధ, శని వారాల్లో షెడ్యూల్ ప్రకారం టీకా అర్హులకి పూర్తి చేయడం జరిగిందన్నారు. పూర్తి చేసిన టీకా వివరాలన్నీ యూవిన్ పోర్టల్ లో నమోదు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మిషన్ ఇంద్ర ధనుష్ రెండవ దశ సెప్టెంబర్ లో, మూడవదశ అక్టోబర్ లో ఉంటుందన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు జయగౌడ్, నాగమ్మ, ఎఎన్ఎంలు శాంతి, రత్నం, ఆదిలక్ష్మి, ఎంఎల్ హెచ్.పిలు శ్రావణి, సంధ్య, ఉషశ్రీ,, రాజశ్రీ, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

తప్పులులేని ఓటరు జాబిత నమోదుకు సహకరించాలి : తహశీల్దార్ రమణ



విశాలాంధ్ర-సీతానగరం: తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించుటకు ఓటర్లు సహకరించాలని, దీనికోసమే ఇంటింటికి వెళ్లి ఓటరు పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఎన్వీ రమణ తెలిపారు.శనివారం ఆయన ఓటర్ల నమోదు,పరిశీలన కార్యక్రమం గూర్చి విశాలాంధ్రతో మాట్లాడారు.ఇంటింటికి ఓటరు ధృవీకరణ కార్యక్రమం జూలై 21 నుండి జరుగుతుందని తెలిపారు. ఇంటింటికి వెళ్లి ఓటరు ధృవీకరణ చేయడం జరుగుతోందని ఆయన చెప్పారు. ఓటర్ల జాబితా నమోదు,పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నియమించిన బి.ఎల్.ఓ లతో రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ బూత్ లెవల్ ఏజెంట్ లు పాల్గొంటున్నట్లు తెలిపారు.10 కంటే ఎక్కువ ఫారాలను బి.ఎల్.ఓకు సమర్పించకూడదని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు సమర్పించిన దరఖాస్తులు అన్నింటికీ ధృవీకరణ పత్రాలను సమర్పించాలని ఆయన స్పష్టంచేశారు. డూప్లికేట్ ఎంట్రీలు, చనిపోయిన ఓటర్లు, శాశ్వతంగా వలస వెళ్ళిన ఓటర్ల వివరాలు పరిశీలన, ఓటర్ల జాబితాలో సవరణలు ఉంటే వాటిని గుర్తించడం జరుగుతుందన్నారు. చిరునామాను మార్చుకున్న ఓటర్ల వివరాలు,10 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న ఇళ్ల డోర్ నంబర్ అడ్రస్ వెరిఫికేషన్ చేస్తున్నారని చెప్పారు. ఇంటి నెంబర్లకు సంబంధించిన ఎంట్రీల సవరణకోసం ఫారం-8 సేకరించడం జరుగుతుందన్నారు.ఎస్సీ, ఎస్టీ, సెక్స్ వర్కర్స్, థర్డ్ జెండర్, పిడబ్ల్యుడి, ప్రత్యేకించి బలహీన గిరిజన సమూహం, పివిటిజి, అట్టడుగు వర్గాల ఓటర్లను నమోదు చేయడానికి తీసుకున్న చర్యలను నిర్ధారించడం జరుగుతుందన్నారు.ఆగస్టు 22 నుండి సెప్టెంబరు 29 వరకు ఓటరు కార్డుపై ఫోటో మిస్ మేచింగ్, క్లారిటీ లేకపోవడం, పోలింగ్ కేంద్రాల మార్పువంటి అంశాలను పరిశీలించడం జరుగుతుందన్నారు.సమగ్ర ముసాయిదా జాబిత సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 16వరకు జరుగుతుందని చెప్పారు. ముసాయిదా జాబిత అక్టోబరు 27న ప్రచురించడం జరుగుతుందని, అక్టోబరు 17 నుండి నవంబరు 30 వరకు అభ్యంతరాలు, క్లైమ్లు సమర్పించకోవచ్చునని అన్నారు. అభ్యంతరాలు, క్లైమ్ లు డిసెంబరు 26 నాటికి పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. తుదిఓటరు జాబితాను 2024 జనవరి 5న ప్రచురించడం జరుగుతుందని చెప్పారు.అక్టోబరు 17 నుండి నవంబరు 30 వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని అక్టోబరు 28,29 మరియు నవంబరు 18, 29 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. 2023 అక్టోబరు 1నాటికి, 2024 జనవరి 1 నాటికి అర్హత కలిగి నమోదుచేసుకోని అభ్యర్థులను వోట్ల కోసం నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు.ఇంటింటి ధృవీకరణలో భాగంగా ఫారం-6 లు,ఫారం-7 లు, ఫారం-8 లు స్వీకరించడం జరుగుతుందన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవల్ ఏజెంట్ల ద్వారా క్లెయిములు, అభ్యంతరాల జాబితాలను పొంది పరిశీలన చేయవచ్చని స్పష్టం చేశారు. ఇంటి నంబరు సున్నా లేదా డాష్ గా ఉన్న చోట్ల ఫారం - 8 తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి ఓటరుగా అర్హత పొందే యువత నుండి కూడా దరఖాస్తులు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.మండలంలోని 64పోలింగు కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. అన్ని పోలింగు కేంద్రాలలో కూడా పరిశీలన కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా రీసర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లోని 30వేల సరిహద్దు రాళ్ళు పాతిపెట్టే కార్యక్రమానికి రైతులు సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ చిట్టెమ్మ, ఆర్ ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : కోలగట్ల

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రభుత్వ పథకాలు సక్రమంగా ప్రజలకు చేరువ కావడంలో ఉద్యోగుల పాత్ర ఎనలేనిదని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. ప్రభుత్వంలో కీలకమైన వారి సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ నెల 21, 22వ తేదీల్లో విజయవాడ వేదికగా జరగనున్న ఏపీ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం 21వ రాష్ట్ర మహాసభలకు విచ్చేయాలని కోలగట్లకు ఆ సంఘ నాయకులు శనివారం ఆహ్వానం పలికారు. తొలుత ఉప సభాపతి చేతుల మీదుగా మహా సభలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య వారధిలా ఉద్యోగ సంఘ నాయకులు పని చేస్తున్నారని ప్రశంసించారు. వారికి ఏ సహాయం కావాలన్నా తాను ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీవీ రమణ, జిల్లా అధ్యక్షుడు జె.మురళి, కార్యదర్శి ఎ.సురేష్, కోశాధికారి సుధాకర్, ఇతర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ త్రివర్ణ పతాకాలను అందచేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: బలిజీపేట మండల కేంద్రంలో నేడు వరుసగా మూడవరోజు నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ వారు అందచేసిన జాతీయ త్రివర్ణ పతాకాలను స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులకు ఎమ్మెల్యే అందజేసారు.ఆజాది క అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 75 వసంతాలు పూర్తి చేసుకొని స్వతంత్ర భారతదేశంలో ఎంత ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడంలో భాగంగా దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో అందరూ ఆయా కార్యక్రమాలలో పాల్గొని దేశభక్తిని చాటి మన దేశ గౌరవాన్ని మరింత పెంపొందించాలని ఎమ్మెల్యే తెలియజేశారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం

విశాలాంధ్ర-రామభద్రపురం : విద్యార్థులు సమస్యలు పరిష్కరించడమే ఎస్ఎఫ్ఐ ఉద్దేశ్యమని జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు రవికుమార్ అన్నారు. శనివారము గ్లోబల్ వ్యూ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో జెండా వందనం చేశారు. అనంతరం అనంతరం రవి మాట్లాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులపై చిన్నచూపు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు సమస్యలు పరిష్కారం చేపట్టే వరకు ఎల్లవేళలా విద్యార్థుల కొరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ ట్రైల్ రన్

విశాలాంధ్ర-పార్వతీపురం: స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, పార్వతీపురం ఆర్డీఓ హేమలతలు పలుసూచనలు చేసి ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని కోరగా శనివారం అన్నిశాఖల అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.శనివారం సాయంత్రం ఆర్మెడ్ రిజర్వ్ విభాగం ఆధ్వర్యంలో పెరేడ్ కసరత్తులు ప్రారంభం చేశారు. జాతీయ పతాక ఆవిష్కరణలో ముందు, తరువాత చేయనున్న కసరత్తు, మైదానంలో పెరేడ్ నిర్వహణపై ట్రైల్ రన్ నిర్వహించారు.ఈకార్యక్రమంలో డి. ఎస్పి నాగేశ్వరరావు, ఆర్ఐ లు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వివిధ శాఖలకు సంబంధించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్,జిల్లా రెవెన్యూ అధికారి అదేశాలు మేరకు శఖటాలు ఏర్పాట్లలో డ్వామా,హౌసింగ్,వ్యవసాయ- ఉద్యాన శాఖ,విద్యా, వైద్య, ఐటీడిఏ, వెలుగు, జిసిసి, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మన్యం జిల్లాలో రెండో ఏడాది జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దిగ్విజయంగా జరిగేందుకు జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి గుర్తింపు తేవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పిలు కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, డి.ఎస్.పి బలివాడ నాగేశ్వర రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నేడు వాలంటీర్లకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీలోని 30 వార్డులలో గల 15 సచివాలయాల పరిధిలో వివిధ కారణాల వలన ఖాళీ అయిన 13 వార్డు వాలంటీర్ల భర్తీ చేసెందుకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ధరకాస్తు చేసిన అభ్యర్థులకు నేడు మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని సంభందిత అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఇంటర్వ్యూ కు హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు కోరారు.

భార్యను హింసించిన నేరానికి భర్తకు రెండేళ్ల జైలుశిక్ష

విశాలాంధ్ర-సీతానగరం : సీతానగరం మండలం చినభోగిల గ్రామానికి చెందిన కె. కుమార్ కు బొబ్బిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. సరోజనమ్మ రెండేళ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు. 2020 సెప్టెంబరు 2వ తేదీన కుమార్ తన భార్యలావణ్యను హింసించడంతోపాటు రాడ్డుతో తలపై కొట్టడంతో ఆమె ఫిర్యాదు చేశారు. నేరం రుజువు కావడంతో శిక్షతోపాటు రూ.4 వేలు జరిమానా విధించిన తీర్పును ఎస్ఐ నీలకంఠం వివరించారు.

యువత చెడు వ్యసనాలకు లోనుకావద్దు...

ట్రైబల్ రైట్స్ ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ

విశాలాంధ్ర -కురుపాం: అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా ట్రైబల్ రైట్స్ ఫోరం అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణ ఆధ్వర్యంలో నీలకంఠపురంలో యువజనోత్సవం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భారత దేశంఆర్థికాభివృద్ధి , విద్యాభివృద్ధి తో పాటుగా అన్ని రంగాల్లోప్రపంచంలో ఉన్నతమైన స్థానానికి ఎదగాలంటే అది యువతకే సాధ్యం అని అన్నారు. ఈ సమాజంలో ఉన్నటువంటి యువతీ యువకులు చెడు వ్యసనాలకు లోను కాకూడదని,తద్వారా జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.ఉత్తమ లక్ష్యం తో ఉన్నతమైన చదువు లను అభ్యసించి ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలని కోరారు. అర్ధాంతరంగా చదువు లకు దూరంగా ఉన్న యువత రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మినక వసంత,ప్రవీణ్,బన్నీ పాల్గొన్నారు.

బలిజిపేటలో కొనసాగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర -బలిజిపేట: మండల కేంద్రమైన బలిజిపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారము ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతీ గడపకు వెళ్లి ప్రజలను కలుసుకొని వారికీ ప్రభుత్వం అందజేసిన పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఇంకా ఏమి కావాలని అడిగి వాటిని తీర్చేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. సీఎం జగన్ మోహన్ రెడ్డికి, తనకు ఆశీస్సులు అందజేయాలని కోరుతున్నారు.ఈకార్యక్రమంలో మండల ప్రజాప్రతినిదులు, నాయకులు, కన్వీనర్లు, అధికారులు,సచివాలయం ఉద్యోగులు,వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు.

రాష్ట్రస్థాయి పురస్కారాల పట్ల ఎంఈఓల సంఘం హర్షం

విశాలాంధ్ర -బలిజిపేట: పార్వతీపురం మన్యం జిల్లానుండి నాలుగు పాఠశాలలు రాష్ట్ర ప్రతిభా అవార్డులకు ఎంపిక కావడంపట్ల పార్వతీపురం మన్యంజిల్లా మండలవిద్యాశాఖ అధికారుల సంఘం హర్షం వ్యక్తంచేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు సామల సింహాచలం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ నాగభూషణరావు,గౌరవ అధ్యక్షులు నారాయణస్వామి ఉపాధ్యక్షులు ఎం వెంకటరమణలు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రస్థాయిలో10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల సీతంపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జియ్యమ్మవలస,భద్రగిరి ఏపీ బాలికల గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్,రేగులపాడు కేజీబీవీ పాఠశాలలు రాష్ట్రస్థాయిఅవార్డులకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. రాష్ట్రస్థాయిలో ఎనిమిది పాఠశాలలను ఎంపిక చేయగా, అందులో నాలుగు పాఠశాలలు మన్యం జిల్లా నుండి ఎంపిక కావడం చాలా గొప్పవిషయమన్నారు. ఉత్తమ పాఠశాలలుగా ఎంపిక కావడానికి కృషిచేసిన ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బందికి ఎంఈఓల సంఘం తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని సామల సింహాచలం తెలిపారు.

ఉత్సాహంగా వాలంటీర్ల ఆటల పోటీలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : గ్రామ వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటై నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఎస్.కోట పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గ్రామ వాలంటీర్లు ఏర్పాటు చేసుకున్న క్రీడా పోటీలను ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ధృడత్వం వాలంటీర్లలో అలవడుతాయని తెలిపారు. ఆటలు ఆడటం వల్ల క్రమశిక్షణతో నిజాయితీగా పని చేయాలన్న సంకల్పం ఏర్పడుతుందని అన్నారు. అలుపెరుగకుండా సంక్షేమ విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లకు క్రీడా పోటీలు ఆనందం, ఆహ్లాదంతో పాటు పోటీతత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే అందించడంలో నిత్యం శ్రమ పడుతూ ఒత్తిడికి గురయ్యే గ్రామ వాలంటీర్లకు ఈ క్రీడలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయని అన్నారు. ముఖ్యమంత్రివర్యులు ఏ సదుద్దేశ్యంతో అయితే 2019వ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసారో ఆ ఉద్దేశ్యం సంపూర్ణంగా నెరవేరేలా కష్టపడుతున్న వాలంటీర్లకు అభివందనములు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింతగా కష్టపడి పనిచేసి ప్రభుత్వమునకు వచ్చిన మంచిపేరు నిలబడేలా ప్రతి ఒక్క వాలంటీరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీరికి ఆటల పోటీలు నిర్వహించారు. తదుపరి, ఈ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా రేపు ఉదయం 7:00 గంటలకు ఇదే ఆవరణలో క్రికెట్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషి కుమారి, ఎం.పి.టి.సిలు దారగిరి, ధర్మారావు, దేముడు, రామచంద్రరావు, సర్పంచులు సుంకరి ఈశ్వరరావు, రమణ, సూర్యనారాయణ, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు బోజంకి గోవింద, బుజ్జి, వెంకటరావు, పోతయ్య, రమణ, వాలంటీర్లు, పాల్గొన్నారు.

19 కేసుల్లో పట్టుబడ్డ మద్యం, సారాను ధ్వంసం చేసిన పోలీసులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట నియోజకవర్గంలోని శృంగవరపుకోట, లక్కవరపుకోట, కొత్తవలస పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇటీవల 19 కేసుల్లో పట్టుబడిన మద్యం, నాటుసారాను స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఏఈఎస్ శైలజారాణి ఆధ్వర్యంలో శనివారం ఎస్.కోట పోలీస్ స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ జె.తారకేశ్వరరావు తెలిపారు. మద్యం, నాటుసారా అక్రమ రవాణా, అమ్మకం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టపరమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు.